చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన శ్రీమహాశక్తి దుర్గామాత ఎకో ఫ్రెండ్లీ విగ్రహం

దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ మైసమ్మ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం హోమం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎన్.రమేశ్, జి.ప్రసన్నాంజనేయలు, సి.యాదవరెడ్డి, పి.వెంకటేశ్ గౌడ్, కె.దిలీప్ గౌడ్, పి.శ్రీహరిచారి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఏ రామాగౌడ్, మధుసూదనాచారి, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

- గోల్నాక

కాచిగూడ,అక్టోబర్ 5 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం బర్కత్‌పురలోని సూర్యభగవన్ ఆలయంలో మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు కుంకుమార్చన, హోమాది కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు.

అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

పటేల్‌నగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి

అంబర్‌పేట, అక్టోబర్ 5 : అంబర్‌పేట నియోజకవర్గంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్ అంబర్‌పేట డివిజన్లలో నెలకొల్పిన అమ్మవారి మండపాల వద్ద ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. మూడోరోజు అంబర్‌పేట మహంకాళి అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవిగా దర్శనమించారు. సామూహిక కుంకుమార్చన, హోమాలు జరిగాయి. రంగా ప్రదీప్‌గౌడ్, బింది శశికాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి అడ్వైజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పి.గిరిధర్‌గౌడ్, ప్రతినిధులు పి.మహేందర్‌గౌడ్, శ్రీమంత్‌గిరి, పి.రామ్మోహన్‌రావు, కోటం అనిల్‌కుమార్, ఈ.సాయికిరణ్ పాల్గొన్నారు. బతుకమ్మ కుంట శ్రీమైసమ్మ అమ్మవారు భక్తులకు శ్రీఅన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. సేవా సమితి చైర్మన్ కోట్ల శివకుమార్ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు గావించారు. పటేల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి డీపీరెడ్డి పూజలు చేశారు.



ఎస్ఎస్‌కె సమాజ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహానికి ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. మహిళా మండల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో దాండియా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు, సమాజ్ ప్రతినిధి హెచ్.కుమార్ తెలిపారు. పూజల్లో నగరి సురేందర్, రాధాకృష్ణ, శ్రీ చవాన్, యోగిరాజ్, రతన్ కమల్, సిరిగిరి రాణి, సిరిగిరి మంజు, సరస్వతి పాల్గొన్నారు.

- అబిడ్స్

పూజలందుకుంటున్న మహాశక్తి దుర్గామాత

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 5 : ప్రతి యేడాది తరహాలోనే ఈసారి కూడా అతిపెద్ద ఎకో ఫ్రెండ్లీ అమ్మవారి విగ్రహం 65 అడుగుల శ్రీ మహాశక్తి దుర్గామాతగా భక్తుల నీరాజనాలను అందుకుంటున్నది. శ్రీ నవదుర్గా నవరాత్రి ఉత్సవ సమితి చైర్మన్, తెలంగాణ గంగపుత్ర ఎడ్యుకేషనల్ డెవ లప్‌మెంట్ ఫౌండేషన్ చైర్మన్ గులాబ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 25 వసంతాల సందర్భంగా శ్రీమహాశక్తి దుర్గామాత విశ్వరూపిణి అతిపెద్ద అమ్మవారిని ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. అమ్మవారిని చూసేందుకు భారీగా తరలివస్తున్న భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు పటిష్ట చర్యలు చేపట్టారు.

శ్రీఅన్నపూర్ణదేవిగా మహంకాళి అమ్మవారు

రెడ్‌హిల్స్ డివిజన్ ఏడుగుళ్ల పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆనంద్‌కుమార్ గౌడ్, కో ఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ అగర్వాల్

ఆసిఫ్‌నగర్ గండిమైసమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

శ్రీఅన్నపూర్ణదేవిగా బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారు



కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ హరిదాస్ పురాలో జై భీమ్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు మాత మండపంలో పూజలలో పాల్గొన్న శ్రీకాంత్, దేవ్‌రాజ్, పరమేశ్

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు

కాచిగూడ, అక్టోబర్ 5 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని 13 పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, హిమయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యరాణితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ పాలనపై యావత్ ప్రజానీకం నీరాజనం పలుకుతున్నారని, పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పొరుగు రాష్ట్రాల కంటే కేసీఆర్ హయంలో తెలంగాణ మొదటిస్థానంలో ఉందన్నారు.కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. 28 రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం చేయలేని సాహసాన్ని మాజీ సీఎం కేసీఆర్ చేశారని, పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి, ఉచితంగా అందజేశారన్నారు. కార్యక్రమంలో హిమయత్‌నగర్ ఆర్ఐ మధు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద 17 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.9.14 లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం అందజేస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ వరం లా మారిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- గోల్నాక

ఎమ్మెల్యేకు ఆహ్వానం

బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంటలోని శ్రీమైసమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవాలకు రావాలని దేవస్థాన సేవా సమితి చైర్మన్ కోట్ల శివకుమార్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి ఆహ్వానించారు. గోల్నాకలోని క్యాంపు కార్యాలయంలో ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు శేఖర్, మనోజ్, గౌరీశంకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

- అంబర్‌పేట

తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. శనివారం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో జలమండలి జీఎం సుబ్రహ్మణ్యం, డీజీఎం లక్ష్మీనర్సింహాతో కలిసి ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ పర్యటించారు.

- మెహిదీపట్నం

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు

వివరాలు వెల్లడిస్తున్న స్వయం సేవకులు

కార్వాన్, అక్టోబర్5 : విజయదశమిని పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రతినిధులు గంగాధర్, రాజశేఖర్, విజయ్ తెలిపారు. శనివారం గుడిమల్కాపూర్‌లోని జాంసింగ్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. ప్రతినిధులు మాట్లాడుతూ.. విజయదశమితో పాటు ఆర్ఎస్ఎస్ స్థాపించి 99 వసంతాలు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న క్రమంలో ఈసారి ఆర్ఎస్ఎస్ గోల్కొండ, పశ్చిమ బాగ్ అధ్వర్యంలో 6వ తేదీ ఆదివారం సాయంత్రం జాంసింగ్ ఆలయ ప్రాంగణంలో నిర్వహించే విజయదశమి ఉత్సవాలు ప్రత్యేకతను సంతరించుకుంటాయని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కె.వి. నర్సింహాచారి, ముఖ్య వక్తగా సుధీర్ పాల్గొంటున్నట్లు ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు తెలిపారు.

మేరు కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

నామినేటెడ్ పదవుల పంపిణీలో మేరు కులస్తులకు ప్రాధాన్యత కల్పించేలా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకు రావాలని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని రాష్ట్ర మేరు సంఘం నాయకులు కోరారు. మేరు సంఘం నాయకులు, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్, ఆదిమూలం శంకర్, వెన్ను శివకుమార్, పల్లాల నవీన్‌కుమార్ కలిశారు. విషయమై రాహుల్ గాంధీని కలిసేందుకు త్వరలోనే ఢిల్లీకి వెళ్లనున్నట్లు వారు పేర్కొన్నారు. - అబిడ్స్

సన్మానం..

గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయ బోనాలను విజయవంతంగా నిర్వహించడం గర్వంగా ఉందని గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం సలహాదారు, మాజీ అధ్యక్షుడు బొమ్మల సాయిబాబాచారి అన్నారు. రిసాల బజార్‌లో వృత్తి పనివార్ల సంఘం ఆధ్వర్యంలో సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సాయిబాబాచారి, నూతన అధ్యక్షుడు శివశంకర్, నాయకులు శ్రీకాంత్ చారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్ చారి పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

వర్షం నీరు పోయేలా..

నాంపల్లి నియోజకవర్గం మాసాబ్ ట్యాంక్ – మెహిదీపట్నం ప్రధానరోడ్డులో ఎన్ఎండీసీ సమీపంలో వర్షంనీరు రోడ్డుపై నిలువడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణాగౌడ్ అక్కడికి చేరుకుని నీరు సజావుగా పోయేలా చర్యలు చేపట్టారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

- మెహిదీపట్నం

అన్నదానం..మహాదానం

అన్నదానం మహాదానమని, పేదల ఆకలిని తీర్చడానికి అన్నదానాలు దోహదపడుతాయని జై భవానీ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు ఎ.సూర్యప్రకాశ్‌సింగ్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో బర్కత్‌పుర చమన్ వద్ద విశాల్ నవరాత్రి మహోత్సవ్ సందర్భంగా శనివారం సూర్యప్రకాశ్‌సింగ్ భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పోతంశెట్టి సురేశ్, వివేక్ ఆనంద్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

- కాచిగూడ

ఉన్నత ప్రమాణాలతో విద్యను అభ్యసించాలి

ఉన్నత ప్రమాణాలతో విద్యను అభ్యసించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. జీవీకే ఎడ్యుటెక్ సంస్థ డైరెక్టర్ గుండాల వైద్యకుమార్ ఆధ్వర్యంలో ధృవ ఎలైట్‌లో యాన్యువల్ మీట్ జరిగింది. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సినీనటి కవిత, మోటివేటర్ డా.హరికృష్ణ, అజయ్‌మిశ్ర, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డా.హరి, మిస్ ఇండియా–2021 డా.ప్రపంతి పాల్గొన్నారు.

- అంబర్‌పేట

ఖైరతాబాద్ డీసీసీ ఉపాధ్యక్షుడిగా ధన్‌రాజ్

కాంగ్రెస్ ఖైరతాబాద్ డీసీసీ ఉపాధ్యక్షుడుగా సెట్విన్ మాజీ డైరెక్టర్ ఎస్.ధన్‌రాజ్ నియమితులయ్యారు. ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. తనకు ఈ పదవి లభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

- అబిడ్స్

లైంగిక దాడి కేసులో.. మల్లిక్‌కు ముందస్తు బెయిల్

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ) : జానపద గాయకుడు సింగారపు మల్లేశం అలియాస్ ఎస్‌వీ మల్లిక్‌తేజకు హైకోర్టు ముందస్తు బెయిల్ ముంజూరు చేసింది. జగిత్యాల కలెక్టరేట్ సాంస్కృతిక సారథిలో ఉద్యోగి అయిన అతడిపై ఓ గాయని ఫిర్యాదు చేసింది. జగిత్యాల పీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఆరేండ్ల క్రితం ఎమ్‌వీ మ్యూజిక్ అండ్ మూవీస్ పేరుతో యూట్యూబ్ చానల్ ప్రారంభించామని, మూడేండ్ల క్రితం నుంచి పలుమార్లు లైంగికదాడికి పాల్పడినట్టు ఫిర్యాదులో పేర్కొంది. పెండ్లి చేసుకోవాలని ఫోన్ చేసి బెదిరించేవాడని, డబ్బులు ఇవ్వడం లేదని ఫిర్యాదులో వివరించింది. రెండు రకాల ఫిర్యాదులు చేసినట్టు న్యాయవాది లక్ష్మణ్ వాదనల్ని వినిపించగా ఏకీభవించిన హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.25వేల చొప్పున ఇద్దరి పూచీకత్తులను జమానత్ గా జగిత్యాల టౌన్ పీఎస్‌లో సమర్పించి అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది.

కేటీఆర్‌పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

అబిడ్స్, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్ హెచ్చరించారు. కేటీఆర్‌పై యూ ట్యూబ్‌లలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీసీఎస్‌తో పాటు అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఆశీష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, చిల్లర రాజకీయాలకు పాల్పడడం తరదన్నారు. బీఆర్ఎస్ నాయకులు సహనాన్ని పరిశీలించవద్దని, తమ పార్టీ ఉద్యమంలో ఎన్నో ఒడు దొడుకులను ఎదుర్కొని రాష్ట్ర సాధనకు పాటు పడి ప్రజల సహకారంతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్ కుమార్ యాదవ్

నేటి నుంచి గర్బా దాండియా

అబిడ్స్ : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో రాజస్థానీ ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సొసైట్టీ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి గర్బా దాండియా ప్రారంభించనున్నట్లు రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఎగ్జిబిషన్ మైదానంలో దాండియా ఏర్పాట్లను ఆయన ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి బి.సురేందర్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. గోవింద్ రాఠి మాట్లాడుతూ.. ఆరోతేదీ నుంచి ప్రారంభమయ్యే గర్బా దాండియా కార్యక్రమం ఈ నెల 10 వరకు కొనసాగుతుందని తెలిపారు. విశాలమైన ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గిరిధారిలాల్ డాగా, మనోజ్ జైస్వాల్, సుమిత్ రాఠి పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్‌రాఠి, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, సుమిత్ రాఠి

మున్నూరుకాపు మహిళ శక్తి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో తెలంగాణ మున్నూరుకాపు రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు మణిమంజరి సాగర్ ఆధ్వర్యంలో పలువురు బీసీ మహిళా నాయకులు పాల్గొని బతుకమ్మలను పేర్చి ఆడారు.

- రవీంద్రభారతి

విద్యాలయంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. శనివారం వర్సిటీ దర్బార్ హాల్ వద్ద వేడుకల్లో వర్సిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మ పూజలు చేసి ప్రారంభించారు.

- సుల్తాన్‌బజార్

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ బి.దీపక్‌కుమార్ ట్యాంక్‌బండ్ వద్ద కాకా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

- అంబర్‌పేట

కార్మిక పక్షపాతి మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి (కాకా) జయంతిని పురస్కరించుకొని ట్యాంక్‌బండ్ వద్ద ఆయన విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెన్న సదానందం పూలమాల వేసి నివాళుర్పించారు.

- రవీంద్రభారతి

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ : గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన రైల్వే ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద చోటుచేసుకున్నది. కాచిగూడ ఎస్సై జి.సురేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి (40) శనివారం కాచిగూడ రైల్వేస్టేషన్ వెనుకభాగం ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఒంటిపై ఎరుపు టీ షర్ట్, నలుపు ప్యాంట్ , ఎత్తు 5.7 ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712660546లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

అజంతా రైల్లో దొంగతనం

అజంతా రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఒట్టేపల్లికి చెందిన కృష్ణయ్య కుమారుడు నీరుబట్టి బాలాజీ అజంతా రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యలో బ్యాగు చూసుకునే సరికి అందులోని 40 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.32 వేలు, 2 సెల్‌ఫోన్లను దొంగిలించారు. శనివారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలి చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

బీజేపీ సభ్యత్వ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఫిరాసత్ అలీ భాఖ్రీ , మాజీ మంత్రి కృష్ణయాదవ్ హాజరై సభ్యులకు సభ్యత్వాన్ని అందించారు.

- చార్మినార్

PUBLIC NOTICE

General Public at large are hereby informed that my clients **Sri T.Venkatesh and Ajit Hinduja** have entered to purchase all that the H.No. 5-5-691/B, PTI No. 1080507624, admeasuring 89 Square yards, equal to 74.40 Square meters with builtup area of Ground and First Floor RCC, each Floor 627 Sq.feet and Second Floor Acc 130 Sq.feet, situated at Goshamahal, Hyderabad and bounded by:- North: H.No. 5-5-691/C&D, South: Lane, East: Neighbours property, West: H.No. 5-5-691/A and paid substantial amount towards advance sale consideration to the Owner and Possessor **Mr. RIZWAN ALI KHAN,** S/o. Late Gulam Ghouse Khan.

If any persons having any right, title or objections, in the above said property shall approach the undersigned with all original documents within 7 days from the date of this notice, failing which the said sale transaction will be completed and no claim or objections of any kind thereafter will be entertained in any manner.

Sd/- B.Yadaiah Goud, Adv.
Off: Flat No. 401, 592/1/D/42/B,
Durga Nagar, Near Ali Cafe X Road,
Amberpet, Hyd-13,
Cell: 9849084753, 9246878837.